Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా


సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 132
సంచిక : 247
పేజీలు : 3
శుక్రవారం, మే 22, 2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

## వ్యవసాయ వ్యర్థాలకు నిప్పు

### -కొనుగోలు కేంద్రంలో ధాన్యం బస్తాలు దగ్ధం



**టి మీడియా ,మే 21 , ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రం సమీపంలో రైతులు పొలాల్లో చెత్తకు నిప్పంటించడంతో ఆ మంటలు గాలికి వ్యాపించి కొనుగోలు కేంద్రంలోని వరి ధాన్యం బస్తాలకు అంటుకున్నాయి. దీంతో అక్కడ కాంటాలు వేసి ఉంచిన వరి బస్తాలు ఒక్కసారిగా మంటల్లో చిక్కుకుని దగ్ధమయ్యాయి. రైతులు వెంటనే మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ, గాలులు బలంగా వీయడంతో మంటలు అదుపులోకి రావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫైర్ సిబ్బందికి సమాచారం అందించినా స్పందన ఆలస్యమైందని రైతులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, "మా వద్ద ఫైర్ వాహనాలు లేవు" అని అధికారులు చెప్పినట్లు రైతులు తెలిపారు. ఈ ఘటనలో సుమారు వంద

మిగతా 2లో

# 'ధరణి' తిప్పలు తప్పిస్తాం..

## -ప్రజా దర్బార్‌లో మంత్రి పొంగులేటి

### -అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



**టి మీడియా, మే 21,సత్తుపల్లి :** "గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, ధరణి పోర్టల్‌లోని లోపాల వల్ల పేదలు, రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాడు గడీల పెత్తనంలో బందీ అయిన భూ రికార్డులను విడిపించి, భూములపై పేదలకే సర్వాధికారాలు కల్పిస్తాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. గురువారం సత్తుపల్లిలోని ఎంఆర్ గార్డెన్స్ లో స్థానిక శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాలకు సంబంధించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక – ప్రజా దర్బార్' సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి.. వందలాదిగా తరలివచ్చిన ప్రజల నుంచి స్వయంగా వినతులు స్వీకరించి, గత ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**-నాడు కాగితాల మోసం.. నేడు అకౌంట్లలోకి కాసులు**

ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకులు అడ్డగోలుగా రూ.8 లక్షల 18 వేల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. "అప్పులు ఉన్నాయని నెపంతో మేము చేతులు ముడుచుకుని కూర్చోలేదు. ఉన్న వనరులతోనే పేదవాడికి భద్రత, భరోసా కల్పిస్తున్నాం. గత పాలకుల కాలంలో ఎన్నికలు రాగానే ఇందిరమ్మ ఇళ్ల పేరుతో బొమ్మలు చూపించి ఒట్టి కాగితాలకే పరిమితం చేశారు. కానీ మా ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదిలోనే రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇళ్లు మంజూరు చేసింది. ఇప్పటికే 1.25 లక్షల ఇళ్లు పూర్తి కాగా, జూన్ నాటికి మరో లక్ష ఇళ్లు సిద్ధమవుతాయి. వచ్చే జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీని ఘనంగా ప్రారంభిస్తున్నాం" అని ప్రకటించారు. హైదరాబాద్‌లో బటన్ నొక్కితే ఒక్క రూపాయి లంచం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే ప్రతి సోమవారం నిధులు జమ చేస్తున్నామన్నారు. ఇళ్లు కట్టుకునే పేదలకు ములకలపల్లి క్వారీ నుంచి నాణ్యమైన ఇసుకను ఉచితంగా అందిస్తామని చెప్పారు. గత పాలకుల హయాంలో నిరుద్యోగులను రోడ్డున పడేస్తే.. తమ ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్లలోనే 72,000 ఉద్యోగాలు భర్తీ చేశామని, త్వరలోనే మరో కొత్త కొలువుల ప్రకటన రాబోతుందని తెలిపారు.

**కాలపరిమితి లోగా భూముల కొలతలు.. పహాణీల్లో పేర్లు**

సత్తుపల్లి పట్టణ పరిధిలోని 399 సర్వే నంబర్ అంశంతో పాటు, చుట్టుపక్కల 9 గ్రామాల్లో ఉన్న దాదాపు 6,500 ఎకరాల భూ సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. పేదపల్లి, నారాయణపురం పరిసరాల్లోని 5,500 ఎకరాల పైచిలుకు భూములను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో కొలతలు (సర్వే) చేపట్టి, స్వాధీనంలో ఉన్న అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని, పహాణీలలో వారి పేర్లు ఎక్కించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియ వేగంగా పూర్తి కావడానికి రైతులు, స్థానికులు అధికారులకు సహకరించాలని కోరారు. పాత ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన నిధుల బకాయిలు, ఇతర పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని, ఒకట్రెండు రోజుల్లోనే ఫలితాలు వస్తాయని చెప్పారు.

**అటవీ అడ్డంకులు వద్దు.. రైతులకు పూర్తి రక్షణ**

రుద్రాక్షపల్లి, కొకపాడు, తాళ్ళపెంట, రామచంద్రాపురం, వెంకటగిరి సహా సరిహద్దుల్లోని 10-12 గ్రామాల్లో నెలకొన్న అటవీ-రెవెన్యూ భూముల వివాదాలపై మంత్రి కఠిన ఆదేశాలు జారీ చేశారు. "ఈ వర్షాకాలం ప్రారంభం అయ్యేలోపే అటవీ సరిహద్దులను కొలిచి తేల్చాలి. మిగిలిన రెవెన్యూ భూమిలో తరతరాలుగా

మిగతా 2లో

విద్యుత్ సరఫరా నిలుపుదల

అత్యవసర మరమ్మతుల కారణంగా

22.05.2026 న

ఖమ్మం పట్టణంలోని 132/33 కేవీ ఉపకేంద్రంలో

అత్యవసర మరమ్మతుల కారణంగా

ఉదయం 07:00 గంటల నుండి

09:00 గంటల వరకు

విద్యుత్ సరఫరా నిలిపివేయబడును.

కావున ఖమ్మం పట్టణంలోని

అన్నీ ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం కలుగును.

విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని

విద్యుత్తు శాఖ మనవి.

## వ్యవసాయ మార్కెట్ తనిఖీ చేసిన కలెక్టర్

**టి మీడియా, మే 21,లక్ష్మీదేవిపల్లి :** మండలం కొత్తగూడెం వ్యవసాయ కమిటీ మార్కెట్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కెట్ యార్డులో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు, నిల్వలు, అన్‌లోడింగ్ ప్రక్రియలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ మండలాల నుంచి రైతులు మొక్కజొన్నతో మార్కెట్ యార్డుకు తీసుకొచ్చిన ట్రాక్టర్లు, లారీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కమిటీ గోడౌన్లలో అందుబాటులో ఉన్న నిల్వ సామర్థ్యం, గోడౌన్ల వినియోగం, రవాణా ఏర్పాట్లు, హమాలీల అందుబాటు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వ్యవసాయ కమిటీ మార్కెట్‌లో సుమారు 2500 మెట్రిక్ టన్నుల గోడౌన్ సామర్థ్యం అందుబాటులో ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, గుండాల మండలాలకు చెందిన మొక్కజొన్నను ఈ మార్కెట్‌కు మ్యాపింగ్ చేసినట్లు తెలిపారు.మార్కెట్ యార్డులో మొక్కజొన్న బస్తాల అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్, వివిధ మండలాల నుంచి వచ్చిన ట్రాక్టర్లు, లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎక్కువసేపు నిరీక్షించాల్సిన పరిస్థితి లేకుండా అవసరమైన హమాలీలు, యంత్ర సామగ్రి అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రస్తుతం సుమారు 110 మంది హమాలీలు విధుల్లో ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. అవసరమైతే అదనపు హమాలీలను ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మొక్కజొన్న బస్తాల తూకం, నిల్వ, రవాణా ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించాలని, గోడౌన్లలో నిల్వలను శాస్త్రీయ పద్ధతుల్లో భద్రపరచాలని అధికారులకు సూచించారు. మార్కెట్ యార్డులో రైతులకు తాగునీరు, నీడ, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో తాసిల్దార్ శిరీష, వ్యవసాయ,మార్కెట్ శాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.





## మరువని మహానేత రాజీవ్ గాంధీ

**టీ మీడియా ,మే 21, కూసుమంచి:** యావత్తు జీవితమంతా ప్రజాసేవకే అంకితమై, తమ ప్రాణాలు అర్పించిన మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ దేశ ప్రజలు మరువలేని మహానేత అని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హఫీజుద్దీన్ కొనియాడారు. స్థానిక మినీ గాంధీభవన్, మంత్రి క్యాంపు కార్యాలయం, కూసుమంచి ప్రధాన రాజీవ్ చౌక్ సెంటర్లో గురువారం రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి ఘనంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా హఫీజుద్దీన్ మాట్లాడుతూ మహానేత రాజీవ్ గాంధీ దేశ అభ్యున్నతి కోసం నిరంతర కృషి చేశారని, దేశానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పరిచయం చేసిన పితామహుడు అని ఆయన స్మరించారు. పల్లె గ్రామాల అభివృద్ధి కోసం నేరుగా గ్రామపంచాయతీకి నిధులు చేరే విధంగా రోజ్గార్ యోజన పథకం ప్రవేశపెట్టిన మహాగనుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని హఫీజుద్దీన్ కొనియాడుతూ , స్మరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకటరెడ్డి, కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండ కృష్ణవేణి మహిపాల్, కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ వీరభద్రం, బెల్లంకొండ వెంకన్న, అంతోటి వెంకన్న ,చాట్ల పరుశురాం , బానోతు నాగేశ్వరరావు ,భగవత్ నరేష్, దామోదర్ రెడ్డి, చెన్ను వెంకటరమణ, మొక్క రామకృష్ణ, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, పాల్గొన్నారు.



## ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద హెచ్చుతగ్గులు

### లోడ్ బ్యాలెన్స్‌పై విద్యుత్ శాఖ చర్యలు

**టీ మీడియా,మే21, బూర్గంపహాడ్ :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక పంచాయతీలో ట్రాన్స్‌కో డీఈ జీవన్ కుమార్ ఆదేశాల మేరకు ఏడీఈ నరసింహారావు పర్యవేక్షణలో ఏఈ ఉపేందర్ ఆధ్వర్యంలో గురువారం విద్యుత్ శాఖ సిబ్బంది ట్రాన్స్ ఫార్మర్ల వద్ద హెచుతగ్గులు. లోడ్ బ్యాలెన్స్ పై చర్యలు చేపట్టారు. ఎండ వేడిమి ఎక్కువగా ఉండడంతో పాటు వినియోగదారులు ఏసీ, కూలర్లు ఎక్కువ సామర్థ్యం మేరకు వాడుతుండడంతో ట్రాన్స్ ఫార్మర్ల వద్ద హై వోల్టేజ్ కారణంగా ఫీజులు ఎగిరిపోతున్నాయని. ఈ క్రమంలో వాటిని సరిచేసేందుకు హెచ్చుతగ్గులు చేస్తూ, లోడ్ బ్యాలెన్స్ చేస్తూ సిబ్బంది, రాత్రనకా పగలనక పని చేస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫీజులు పోవడం జరుగుతుందని, ఈ సమస్యను అధిగమించేందుకు ప్రతిరోజూ ఉదయం గంట, సాయంత్రం గంటసేపు విద్యుత్ సరఫరాకు స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏడీ నర్సింహారావుతో పాటు ఏఈ ఉపేందర్ చెబుతున్నారు. దీనికి వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఎం ఎం.సత్యనారాయణ, లైన్‌మెన్లు పాల్గొన్నారు.

## ధరణి తిప్పలు తప్పస్తాం

సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇచ్చే బాధ్యత నాదే” అని మంత్రి భరోసా ఇచ్చారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలు పొందిన రైతులు సాగు కోసం బోర్లు వేసుకుంటుంటే అటవీ శాఖ అధికారులు ఎక్కడా అభ్యంతరాలు పెట్టవద్దని, జిల్లా అదనపు కలెక్టర్, ఉప కలెక్టర్లు ఈ వ్యవహారాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

## వ్యవసాయ వ్యర్థాలకు నిప్పు

ధాన్యం బస్తాలు దగ్ధమయ్యాయని, లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోతున్నారు. మంటలు పూర్తిగా అదుపులోకి రాకపోతే ఇంకా పెద్ద ఎత్తున ధాన్యం నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

### -తెల్దారుపల్లిలో రూ.9 కోట్లతో ప్రగతి పనులు

### -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



**టీ మీడియా మే 21, ఏదులాపురం మున్సిపాలిటీ :** ప్రజల సంక్షేమంతో పాటు మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ 14వ వార్డు పరిధిలోని తెల్దారుపల్లి నుంచి రాముడు చెరువు మీదుగా ఖమ్మం-కోదాడ రహదారి వరకు రూ.4.02 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 3.6 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెల్దారుపల్లి ప్రాంతంలో ఇప్పటికే రూ.9 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని, తాజా రోడ్డు నిర్మాణంతో స్థానికులకు రవాణా ఇబ్బందులు తొలగనున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల హామీలన్నింటినీ ప్రభుత్వం క్రమ పద్ధతిలో నెరవేరుస్తోందని.. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు.

**- త్వరలోనే కొత్త ఆసరా పింఛన్లు..**

రాబోయే మంత్రివర్గ సమావేశంలో కొత్త ఆసరా పింఛన్ల మంజూరుపై కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి వెల్లడించారు. నిరుద్యోగ యువతకు ఇప్పటికే 72 వేల ఉద్యోగాలు కల్పించామని, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయడంతో పాటు సన్నధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నామని వివరించారు. గురుకుల విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు గుర్తుచేశారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాల పట్టాలను మంత్రి, కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కమిషనర్ శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్‌రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం

**టి మీడియా ,మే 21 ,కామేపల్లి:** కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామానికి చెందిన దేశ స్వాతంత్ర సమరయోధులు బైరెడ్డి నారాయణరెడ్డి గారు(98) వృద్ధాప్య అనారోగ్య కారణాలతో మరణించారు. వారి పార్థివ దేహానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహ్మద్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, ఏపూరి మహేందర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారు చేసిన త్యాగాలను, స్మృతులను గుర్తు చేసుకుంటూ ఈ దేశం ఒక స్వాతంత్ర సమరయోధుని కోల్పోయిందని, విచారం వ్యక్తం చేశారు. వారి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, తోటకూరి శివయ్య ఎడ్లపల్లి శేషగిరిరావు, రాయల ఉపేందర్,కోటి, కొత్త లింగాల గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శుబాబు తోటలో అగ్నిప్రమాదం

### -రైతుకు అండగా సర్పంచ్

**టీ మీడియా మే 21 ?కామేపల్లి:** కెప్టెన్ బంజారా గ్రామానికి చెందిన రైతు కమ్మ మన్మధరావు కి చెందిన 12 ఎకరాల శుబాబు తోట ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కుకుని పూర్తిగా కాలిపోయింది. ఈ విషయం తెలియగానే గ్రామ సర్పంచ్ అరెమ్ అచ్చమ్మ ఏమాత్రం ఆలస్యం చేయకుండా, అత్యంత వేగంగా స్పందించారు. వెంటనే అగ్నిమాపక (ఫైర్) సిబ్బందికి సమాచారం అందించి, వారితో పాటు స్వయంగా రంగంలోకి దిగారు.

**దగ్గరుండి మంటలు ఆర్పించి**

తీవ్రమైన ఎండను సైతం లెక్కచేయకుండా సర్పంచ్ అచ్చమ్మ గారు అగ్నిమాపక సిబ్బందితో కలిసి అక్కడే ఉండి, మంటలు మరింత వ్యాపించకుండా దగ్గరుండి అదుపు చేయించారు. అనంతరం తీవ్ర నష్టంతో కుంగిపోయిన రైతు మన్మధరావును ఆమె పరామర్శించి, ధైర్యం చెప్పారు. ప్రభుత్వ పరంగా రైతుకు తగిన నష్టపరిహారం అందేలా గట్టిగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు.

**గ్రామస్తుల హర్షం :** ఈ సహాయక కార్యక్రమంలో అధికారులైన ఎంపీడీవో రవీందర్, పంచాయతీ కార్యదర్శి రామ్ లాల్ తదితరులు పాల్గొని పరిస్థితిని సమీక్షించారు.





## వెలవెలబోతున్న రుద్రంపూర్ వారాంత సంత

**టీ మీడియా మే 21, చుంచుపల్లి:** ఎండాకాలం తీవ్రత రోజురోజుకు పెరుగుతుండటంతో రుద్రంపూర్ మార్కెట్ ఏరియాలో ప్రతి గురువారం నిర్వహించే వారాంత సంత ఈసారి వెలవెలబోయింది. సాధారణంగా మధ్యాహ్నం నుండే రద్దీగా ఉండే సంతలో ఈసారి సాయంత్రం ఐదున్నర గంటలు దాటినా కొనుగోలుదారులు కనిపించకపోవడంతో వ్యాపారులు నిరాశ చెందుతున్నారు. సంతలో కూరగాయలు, పండ్లు, ఇతర వస్తువులు అమ్మకానికి తీసుకొచ్చిన వ్యాపారులు వినియోగదారుల కోసం గంటల తరబడి ఎదురుచూసినా ఆశించిన స్థాయిలో అమ్మకాలు జరగలేదు. ఎండ తీవ్రత, వడగాల్పులు అధికంగా ఉండడంతో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావడానికి జంకుతున్నారు.సాయంత్రం సమయానికీ వేడి తగ్గకపోవడంతో మార్కెట్ ప్రాంతం మొత్తం నిర్మానుష్యంగా మారింది. ఎండ వేడిమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, వ్యాపారులపై కూడా దాని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. “ప్రతి వారం సంతలో మంచి వ్యాపారం జరుగుతుంది. కానీ ఈసారి ఎండల కారణంగా ప్రజలు రాకపోవడంతో అమ్మకాలు పూర్తిగా తగ్గిపోయాయి” అని కొంతమంది కూరగాయల వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న తీవ్ర ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు అత్యవసర పనులు తప్ప బయటకు రావడం తగ్గించడంతో సంతపై ప్రభావం పడిందని స్థానికులు చెబుతున్నారు.

## పాత లింగాలలో రాజీవ్ గాంధీ వర్ధంతి

**టీ మీడియా మే 21 కామేపల్లి:** ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించాయి. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులర్పించారు.

ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి ముఖ్య నివాళులు అర్పించారు. అ ఈ కార్యక్రమంలోపాల్గొన్న నాయకులుకామేపల్లి మండల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల కార్యకర్తలు ,యువజన కాంగ్రెస్ (యూత్ కాంగ్రెస్) నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.





## ఇబ్బందులకు గురి చేసే వ్యక్తులపై కఠిన చర్యలు

**ఎస్పీ రోహిత్ రాజు**

**టీ మీడియా మే 21 ?, మణుగూరు :**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మణుగూరు సబ్ డివిజన్ పోలీసు అధికారులతో గురువారం నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునే విధంగా దృష్టి సారించాలని అదేవిధంగా పశువుల అక్రమ రవాణా పై ప్రత్యేకంగా నిఘా ఉంచాలని తెలిపారు. అనంతరం అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు.గంజాయి అక్రమ రవాణా,మట్కా,క్రికెట్ బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చేసి నేరాల నియంత్రణకు పాటుపడాలని అన్నారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా నిత్యం వాహన తనిఖీలు చేపడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు నాగబాబు, అశోక్, వెంకటేశ్వర్లు, ఎస్సైలు సురేష్ , పి.వి.ఎన్ రావు, నగేష్, రాజేష్ ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

**ఇంచార్జ్ ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్**

**టీ మీడియా,మే21,సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పరిధిలోని గేటు కారేపల్లి, దుబ్బ తండా,మేకల తండా,పాత కమలాపురం,కొత్త కమలాపురం గ్రామపంచాయతీల్లో ప్రభుత్వం నిర్ణయించిన గడువులో చివరి దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను సింగరేణి ఇంచార్జ్ ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు.గ్రామాల్లో తిరుగుతూ ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిని నేరుగా పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో ఆలస్యం చేయొద్దని స్పష్టం చేశారు.లబ్ధిదారులు వెంటనే పనులు పూర్తి చేసుకోవాలని, నిర్మాణం పూర్తయిన వెంటనే చివరి బిల్లులు విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామపంచాయతీ సిబ్బంది లబ్ధిదారులతో సమన్వయం చేసుకుని నిర్మాణ పనులు వేగవంతం చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకుని సొంతింటి కలను నెరవేర్చుకోవాలని కోరారు.గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలపై స్వయంగా ఎంపీడీవో పర్యవేక్షణ చేయడంతో ఇందిరమ్మ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఏఈ నరేందర్ రావు, ఆయా గ్రామపంచాయతీల సర్పంచులు,ఉపసర్పంచులు, కార్యదర్శులు,సిబ్బంది,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం

**పుస్తకావిష్కరణ చేసిన ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు**



**టీ మీడియా మే 21 ?, ఖమ్మం:**తెలంగాణ ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ రెండవ తేదీన అపాయింటెడ్ డేట్ ను ప్రకటించాలని డిపో స్పేర్,సస్పెన్షన్లు,రిమూవల్స్, ఇంక్రిమెంట్ల కోతలు లేని సంపూర్ణ ఉద్యోగ భద్రత ఆర్టీసీ కార్మికులకు కల్పించాలని తెలంగాణ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం ఖమ్మం బస్ డిపో వద్ద ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ల రోశయ్య అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో గడ్డం లింగమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కేంద్రం అనేక అధ్యయనాలు చేసి రూపొందించిన "ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం–తీసుకోవలసిన జాగ్రత్తలు" అనే పుస్తకాన్ని ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం రీజియన్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గుండు మాధవరావు,పిట్టల సుధాకర్ కోశాధికారి పగిళ్ళపల్లి నరసింహారావు లతో కలిసి లింగమూర్తి ఆవిష్కరించారు.పుస్తకావిష్కరణ చేసిన లింగమూర్తి ప్రసంగిస్తూ ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసే సందర్భంగా ఎదురయ్యే సమస్యలను వచ్చే నష్టాలు.ఇబ్బందులు ముందే గుర్తించి వాటిని ముందే పరిష్కారం చేయాలని ముందు చూపుతో అధ్యయన బృందాలతో అధ్యయనం చేసి తాజా పరిస్థితులను ఆర్టీసీ యాజమాన్యానికి,ఆఫీసర్స్ కమిటీకి,ప్రభుత్వానికి అభిప్రాయాలు తెలిపిన ఏకైక సంఘం ఎస్ డబ్ల్యూఎఫ్ ఒక్కటేనని పేర్కొన్నారు.టిజిఎస్ ఆర్టీసీ కార్మికులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేయాలని,విలీన ప్రక్రియలో వచ్చే అనేక సమస్యలు పరిష్కారం చేసుకునేందుకు వీలుగా అన్ని రిజిస్టర్డ్ కార్మిక సంఘాల ప్రతినిధులను విలీన ప్రక్రియలో భాగస్వామ్యులను చేయాలని జూన్ 2వ తేదీన అపాయింటెట్ డేట్ ను ప్రకటించి అమలు చేయాలని, విలీనం ప్రక్రియ ప్రారంభం కంటే ముందే పరిష్కారం కావలసిన సమస్యలు,లయబులిటీస్ ను వెంటనే పరిష్కరించేలా కృషి చేయాలని,ఆర్టీసీలో ప్రజాతంత్ర హక్కులను పునరుద్ధరించాలని,అందుకోసం మెజార్టీ యూనియన్ ను నిర్ణయించడానికి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని,కార్మికుల కోసం కార్మికులే నిర్వహించుకుంటున్న ఆర్టీసీ ఉద్యోగుల పొదుపు మరియు పరపతి సహకార సంఘం (సిసిఎస్) ఎన్నికలు నిర్వహించుకునేందుకు ప్రభుత్వం,ఆర్టీసీ యాజమాన్యం సహకరించాలని,ఆర్టీసీ కార్మికులకు పెన్షన్ సదుపాయం లేనందున ప్రత్యామ్నాయంలో భాగంగా ఉన్న సంక్షేమ పథకాలైన స్టాఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీమ్ (ఎస్ ఆర్ బి ఎస్),సర్వీస్ లో ఉండి చనిపోయిన వారి కుటుంబ ప్రయోజనం కోసం నిర్వహిస్తున్న స్టాఫ్ బెన్వలెంట్ అండ్ త్రిఫ్ట్ పండ్ (ఎస్ బిటి) లను విలీనం అనంతరం కూడా కొనసాగించాలని, విలీనం అనంతరం కూడా ఆర్టీసీ విస్తరణ,అభివృద్ధి కోసం ఆలోచన చేయాలని,ఆర్టీసీ ఉద్యోగులకు సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని,విలీనం అనంతరం కూడా ప్రస్తుత వైద్య సదుపాయాలు కొనసాగించాలని,రిటైర్ అయిన వారి సమస్యలు పరిష్కరించాలని,కార్మికులకు అనుకూలంగా సర్వీస్ కండిషన్లు మార్పు చేయాలని, మెడికల్ అన్ ఫిట్ అవుతున్న డ్రైవర్లకు ప్రత్యామ్నాయ ఉద్యోగం కల్పించాలని,అదనపు మానిటరీ బెనిఫిట్ స్కీమ్ ను విలీనం అనంతరం కూడా కొనసాగించాలని, ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న అన్ని రకాల అప్పీళ్లను సత్వరమే సానుకూలంగా పరిష్కరించాలని,మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని,విలీన ప్రక్రియ కొనసాగుతున్న క్రమంలో మరికొన్ని సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నందున ఆయా సందర్భాల్లో యూనియన్ల అభిప్రాయాలను పరిశీలించి విలీన ప్రక్రియను పూర్తి చేయాలని లింగమూర్తి ప్రభుత్వానికి,యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.రీజయన్ అధ్యక్ష కార్యదర్శులు గుండు మాధవరావు,పిట్టల సుధాకర్ లు మాట్లాడుతూ ఏప్రిల్ 22వ తేదీ నుండి 24 వరకు ఆర్టీసీలో కార్మికులు సంపూర్ణ ఐక్యతతో సమ్మె చేశారని,ప్రభుత్వం కూడా వెంటనే స్పందించి అన్ని కార్మిక సంఘాలను చర్చలకు పిలిచి 11% వేతన సవరణ చేస్తూ,యూనియన్ల పై ఉన్న ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణకు అంగీకారం తెలిపుతూ,ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయటానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టమైన ప్రకటన చేస్తూ సమ్మె విరమణ చర్యలు తీసుకున్నందుకు వారు ప్రభుత్వానికి,ఆర్టీసీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్ డబ్ల్యూ ఎఫ్ )రాష్ట్ర కమిటీ తరపున ఆర్టీసీ కార్మికుల విలీనంపై అనేక అధ్యయనాలు చేసి రూపొందించిన పుస్తకాన్ని కార్మికులందరూ తప్పకుండా చదవాలని మాధవరావు సుధాకర్ లు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం డిపో మేనేజర్ కార్యాలయం,గ్యారేజీ సెక్షన్ ట్రాఫిక్ సెక్షన్ అధికారులకు,సూపర్వైజర్లకు ఆర్టీసీ కార్మికులందరికీ పుస్తకాలు పంపిణీ చేసిన ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజియన్ కోశాధికారి పగిళ్ళపల్లి నరసింహారావు డిపో కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగడ్డంవెంకటయ్యగుగ్గిళ్లరోశయ్యగ్యారేజ్నాయకులుఎన్.వీరాచారి,ఏ.శ్రీనివాస్,బాలాజీ,ఉషారాణి జి.బాబు,శేషగిరి,ఎం.బాబు,యాకూబ్,పి.వి.చారి,మల్లికార్జున్,బుగ్గవీటి లింగమూర్తి పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి కనపర్చాలి

**-మేయర్ మూడ్ గణేష్**




**టీ మీడియా మే 21, కొత్తగూడెం :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రగతి ప్రణాళిక లో భాగంగా, ఈనెల 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు జరిగే యూత్ ఫెస్టివల్ లో భాగంగా, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో త్రీ ఇంక్లైన్ లోని తెలంగాణ క్రీడమైదానం నందు కొనసాగుతున్న రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొంటున్న 50 మంది బాల,బాలికలకు గురువారం ఉదయం వివిధ కేటగిర్లలోరెజ్లింగ్ పోటీలను నిర్వహించారు .ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం నగర మేయర్ , మూడ్ గణేష్ ,డిప్యూటీ మేయర్ లలిత ,జిల్లా క్రీడాధికారి యం పరంధామ రెడ్డి , టీ.పీ.సీ.సీ ప్రధాన కార్యదర్శి ,జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాగ సీతారాములు పాల్గొన్నారు. నగర మేయర్ మూడ్ గణేష్ శిబిరాలను లాంచనంగా ప్రారంభించారు. అనంతరం బాల, బాలికలకు వివిధ కేటగిరీలలో జరిగిన రెజ్లింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన బాల,బాలికలకు మేయర్, డిప్యూటీ మేయర్ ,జిల్లా క్రీడా అధికారి , ,టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు , బాల బాలికలకు పతకాలను సర్టిఫికెట్లను అందజేశారు .ఈ సందర్భంగా కొత్తగూడెం నగర మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ, ముందుగా వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న బాల,బాలికలను అభినందిస్తూ ,యూత్ ఫెస్టివల్ లో భాగంగా జరిగిన రెజ్లింగ్ పోటీలలో సత్తా చాటి న బాల,బాలికలంతా చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని ప్రభుత్వం క్రీడాకారులను అనేక విధాలుగా ప్రోత్సహిస్తుందని ,అందరూ సద్వినియోగం చేసుకొని మంచి క్రీడాకారులుగా ఎదిగి చదువుతోపాటు ఉద్యోగాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడారిజర్వేషన్ ద్వారా మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరంజిల్లా క్రీడా అధికారి పరంధామ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో, క్రీడాకారులకు అన్ని విధాలుగా శిక్షణ సామాగ్రిని అందించడం జరిగింది, కొన్ని క్రీడా మైదానాలు సైతం సిద్ధమయ్యాయి ,మరికొన్ని త్వరలో పూర్తి కానున్నాయి. కొత్తగూడెంలో బృందావనం వద్ద ఒక స్టేడియాన్ని ఏర్పాటు చేసేందుకు ,ఒక ప్రణాళిక రూపొందించడం జరిగింది త్వరలో స్థానిక శాసనసభ్యులు ,కలెక్టర్ నగర మేయర్ గార్ల సహకారంతో, అది కూడా పూర్తి అయ్యి త్వరలోనే అందుబాటులో రావాలని కోరుకుంటున్నాను అని ఆయన తెలిపారు. టి.పి.సి.సి.ప్రధాన కార్యదర్శి జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నాగ సీతారాములు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిభవంతులైన క్రీడాకారులకు అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తుందని క్రీడాకారులకు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ద్వారా కావలసిన శిక్షణ సామాగ్రిని అందించడం జరుగుతుందని బాల ,బాలికలు చదువుతోపాటు క్రీడలు పట్ల ఆసక్తి కనబరిచి మంచి ప్రతిభవతులుగా ఎదిగి రాష్ట్ర,జాతీయ స్థాయిలో పతకాలు గెలుపొంది జిల్లా ఖ్యాతిని చాటాలని ఆయన సూచించారు .జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి , రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరాశీ ఇంచార్జ్ పెదపాటి కాశీ హుస్సేన్ ,పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో త్రీ ఇంక్లైన్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి ఈసం ప్రవళిక ,ఉప సర్పంచ్ పాల్తీయ లక్ష్మి ,జిల్లా ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బరిగెలభూపేష్ , జిల్లా రెజ్లింగ్అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆదినారాయణ, గుగులోతుకృష్ణ, బోడ గణేష్ పలువురు కోచ్ లు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.